నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

బుధవారం 1 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 1, 2023 | SANGAREDDY | పేజీలు PAGES : 12




# ఆగ్రహ జ్వాలలు

## భగ్గుమన్న గులాబీదండు.. హత్యా రాజకీయాలపై ఆగ్రహం

- స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపారులు
- గ్రామాల్లో ర్యాలీలు, రాస్తారోకోలు
- ఎక్కడికక్కడ బీఆర్ఎస్ శ్రేణుల నిరసనలు, మిన్నంటిన ఆందోళనలు
- మెదక్ ఎంపీ త్వరగా కోలుకోవాలని పూజలు, హోమాలు
- చర్చిలు, మసీదుల్లో ప్రార్థనలు

మధ్యపేజీల్లో..

దుబ్బాక నియోజకవర్గంలో బంద్ ప్రశాంతం



దుబ్బాకలో నిర్మానుష్యంగా మారిన ప్రధాన రహదారి

# మరింత మందికి దళితబంధు

- అందోల్ నియోజకవర్గంలో మరో 5 వేలమందికి దళితబంధు
- దళితవాడల్లో రూ.10 లక్షలతో సీసీ రోడ్లు
- మళ్లీ ఆశీర్వదిస్తే మరింతగా అభివృద్ధి చేస్తా..
- దమ్మున్న నేత సీఎం కేసీఆర్
- సచివాలయానికి అంబేద్కర్ పేరుపెట్టిన గొప్ప నాయకుడు
- అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్
- బస్వాపూర్‌లో దళితులతో ఆత్మీయ సమ్మేళనం
- కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

బస్వాపూర్ దళితుల ఆత్మీయ సమ్మేళనంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న క్రాంతికిరణ్, ఫరూఖ్ హుస్సేన్



8

# సౌమ్యుడు.. సేవాతత్పరుడు

## ప్రజల తలలో నాలుకలా ఉండే వ్యక్తి కొత్త ప్రభాకర్‌రెడ్డి

## ఎంపీపై హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్న ప్రజలు

- ఇంతటి దారుణానికి ఒడిగడుతారా అని ఆక్రోశం
- కాంగ్రెస్ పార్టీ కీచకుడు పాల్పడ్డ దుశ్చర్యతో ఉలిక్కిపడ్డ దుబ్బాక
- ఎంపీ ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు, మృత్యుంజయ హోమాలు
- సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో సేవలు
- మంత్రి హరీశ్‌రావు సన్నిహితుడు అని పేరు
- నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ సేవలు
- సొంత డబ్బులతో అనేక సేవా కార్యక్రమాలు
- ఆయన్ను తలుచుకుంటున్న మెదక్ పార్లమెంట్ ప్రజలు

మధ్య పేజీల్లో..



దుబ్బాకలో సొంత డబ్బులతో దివ్యాంగురాలికి స్కూటీ అందజేస్తున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి (ఫైల్)

**మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి** కొత్త ప్రభాకర్‌రెడ్డికి సౌమ్యుడు, మృదుస్వభావి అని పేరుంది. ప్రజల మధ్య ఉండే నాయకుడని ఆయనకు గుర్తింపు ఉంది. అలాంటి మంచి మనిషిపైన హత్యాయత్నం జరగడం దుబ్బాక నియోజకవర్గ ప్రజలతోపాటు ఉమ్మడి మెదక్ జిల్లావ్యాప్తంగా ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారు. ఎవరు ఏమన్నా పట్టించుకోకుండా తనపని తాను చేసుకుంటూ పోయే ఇలాంటి మనిషిపై దాడి చేయడానికి చేతులు ఎలా వచ్చాయంటూ ప్రశ్నిస్తున్నారు. చీమకైనా హానిచేయని మంచి మనసున్న నాయకుడని, ఎవరి వద్ద రూపాయి ఆశించకుండా నిస్వార్థంతో ప్రజాసేవకు అంకితమైన వ్యక్తి అని కొనియాడారు. రాజకీయాల్లోకి రాకముందు నుంచే కొత్త ప్రభాకర్‌రెడ్డి సేవాభావాన్ని చాటుకుంటూ సమాజసేవలో ముందున్నారు. 'కేపీఆర్ ట్రస్టు' ఏర్పాటు చేసి 2007 నుంచి దుబ్బాక నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సొంతంగా డబ్బులు ఖర్చుచేసి యువతకు డ్రైవింగ్ లైసెన్స్‌లు, పోటీ పరీక్షల అభ్యర్థులకు భోజనం పెట్టించి ఉచితంగా కోచింగ్ ఇప్పించారు. ఇన్ని మంచి పనులు చేసిన కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని అందరూ ఖండిస్తున్నారు. *– సిద్దిపేట ప్రతినిధి/దుబ్బాక, అక్టోబర్ 31(నమస్తే తెలంగాణ)*

# నీరాజనం

- ప్రచారానికి శ్రీకారం చుట్టిన సునీతాలక్ష్మారెడ్డి
- మాసాయిపేట మండలం రామంతాపూర్ నుంచి ప్రారంభం
- భారీ గజమాలలతో సత్కారం
- మంగళహారతులతో మహిళల స్వాగతం
- పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, చైర్మన్ దేవేందర్‌రెడ్డి

8



మాసాయిపేట మండలం రామంతాపూర్‌లో సునీతారెడ్డి, మదన్‌రెడ్డిని క్రేన్ సాయంతో భారీ గజమాలతో సత్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# కర్ణాటకలో ఇవ్వరు.. తెలంగాణలో ఇస్తామని బీరాలు

- ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కాంగ్రెస్ యత్నం
- జహీరాబాద్ ఎస్సీ రిజర్వేషన్ ఉన్నా స్థానిక నేతలకు కాంగ్రెస్ టికెట్ ఎందుకివ్వలేదు..
- వికారాబాద్‌లో మూడుసార్లు ఓడిన వ్యక్తి ఇక్కడ పనికి వస్తాడా..
- కాంగ్రెస్ పార్టీకి జహీరాబాద్‌లో ఓటమి తప్పదు..
- స్థానికుడిగా అభివృద్ధి చేస్తా.. ఆశీర్వదించండి
- జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు
- దేవీప్రసాద్‌రావు, నరోత్తం, తన్వీర్‌తో కలిసి జహీరాబాద్ మండలంలో ప్రచారం

8



జహీరాబాద్ మండలం అనెగుంట ప్రచారంలో డోలువాయిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు